# శాస్త్ర-సాంకేతికాంశాలు

## ఎబోలా వైరస్‌లో కొత్తరకం బొంబాలి

ఎబోలా వైరస్‌లో కొత్తరకాన్ని పరిశోధకులు గుర్తించారు. సియోర్రాలియోన్‌లోని ఉత్తర 'బొంబాలి' ప్రాంతంలో దీనిని గుర్తించారు.

- 'బొంబాలి' (జిల్లా) ప్రాంతం పేరు మీదుగానే ఈ కొత్తరకానికి బొంబాలి వైరస్ అని నామకరణ చేశారు.
- ఎబోలా వైరస్‌లో ఇది ఆరోరకం మిగతా ఐదు (1) జైరే (2) సుడాన్ (3) తైఫారెస్ట్ (4) బుండి బుగ్యో (5) రెస్టాన్.

**ఎబోలా వైరస్:**

- ఎబోలా వైరస్ డిసీజ్ (ఇవిడి). దీనినే ఎబోలా హేమరోజిక్ ఫీవర్ అని కూడా అంటారు. మానవుల పిండాలలో తరచుగా సంభవించే తీవ్రమైన జ్వరం.
- వన్యప్రాణుల నుండి మనుషులకు; మనిషి నుండి మనిషికి ఈ వ్యాధి వ్యాపిస్తుంది.
- సగటున ఇవిడి మరణాల రేటు 50 శాతం.

**నేపథ్యం:**

- 2014-15లో పశ్చిమ ఆఫ్రికా (ముఖ్యంగా గినియా, సియోర్రాలియోన్, లైబీరియా)లో ఎబోలా వ్యాధి కారణంగా 11వేల మందికి పైగా ప్రజలు మరణించారు.

# ఆర్థికాంశాలు

## పశ్చిమ డెడికేటెడ్ ఫ్రీట్ కారిడార్

ఆగష్టు 15 నాటికి తొలి డెడికేటెడ్ ఫ్రీట్ కారిడార్‌ను పొందేందుకు భారతీయ రైల్వే ఏర్పాట్లు చేస్తోంది.

- 190 కి.మి డెడికేటెడ్ ఫ్రీట్ రైల్వే మార్గం ఉత్తరప్రదేశ్‌లోని దాద్రి రాజస్థాన్‌లోని పుతరా ప్రాంతం, మధ్య పశ్చిమ డెడికేటెడ్ ఫ్రీట్ కారిడార్ కింద నిర్మాణం కానుంది.

**డెడికేటెడ్ ఫ్రీట్ కారిడార్స్ అనగా:**

- ఉత్తర భారతదేశంలోని పారిశ్రామిక ప్రాంతాల నుండి తూర్పు, పశ్చిమ తీరాల్లోని నౌకాశ్రయాలకు వస్తువులను రవాణా చేసి కేవలం వస్తు రవాణా రైల్వే మార్గాలు.
- స్వర్ణ చతుర్భుజిగా పిలవబడుతున్న నాలుగు ప్రధాన రవాణా మార్గాలతో పాటు డెడికేటెడ్ ఫ్రీట్ మార్గాలను నిర్మిస్తున్నారు.

**పశ్చిమ డెడికేటెడ్ ఫ్రీట్ కారిడార్స్:**

- 1504 కి.మీ. సుదూర మార్గం
- ఇది హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌ల గుండా వెళుతుంది.

# పాలిటీ అండ్ గవర్నెన్స్

## డేటా ప్రొటెక్షన్ బిల్లు ముసాయిదా

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.ఎన్.శ్రీకృష్ణ నేతృత్వంలోని కమిటీ ఇటీవల తన సిఫార్సులను; ముసాయిదా చట్టాన్ని పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2018 పేరుతో ప్రభుత్వానికి సమర్పించింది.

- ఇది రెండు రకాల అంశాలను కలిగి ఉంది.
  1) వ్యక్తిగత డేటా యొక్క చట్టపరమైన హద్దులు
  2) శాసనబద్ధత

**నేపథ్యం:**

- 2017 జులైలో డిజిటల్ ప్రపంచంలోని వ్యక్తిగత సమాచార భద్రత కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించేందుకు సూచనలు చేయాల్సిందిగా 10 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.

**పర్సనల్ డేటా ప్రొటెక్షన్ 2018 బిల్లు ముఖ్యాంశాలు:**

- వ్యక్తిగత గోప్యత అనేది ప్రాథమిక హక్కు మరియు సమాచార గోప్యతలో వ్యక్తిగత సమాచారానికి రక్షణ కల్పించడం అవసరం అని ముసాయిదా బిల్లు పేర్కొంది.
- సమాచార పరస్పర మార్పిడిలో ఇరుపక్షాల మధ్య నమ్మకాన్ని ఏర్పాటు చేయాలి.
- డేటా ప్రొటెక్షన్ అథారిటీ ఆఫ్ ఇండియా (డిపిఎఐ)ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఒక ఛైర్‌పర్సన్ ఆరుగురు శాశ్వత సభ్యులతో సంబంధిత చట్టం అమలుకు బాధ్యత వహించే విధంగా దీనిని స్వతంత్ర నియంత్రణ సంస్థగా ఏర్పాటు చేయాలి.
- డిపిఎ ఆదేశాలకు ఏమైనా అప్పీల్ వచ్చే సందర్భాల్లో ఒక అప్పీలేట్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలి లేదా ఇప్పటికే ఉన్న అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు తగిన అధికారాలను ఇవ్వాలి.

# పర్యావరణం

## ఆసియా దేశాలకు వరద ముప్పు హెచ్చరికలను ఇవ్వనున్న భారత్

ప్రపంచ మెటియోరాలాజికల్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుఎమ్ఒ) భారతదేశాన్ని త్వరితగతిన హఠాత్తుగా వచ్చే వరద ముప్పు ముందస్తు హెచ్చరికలను జారిచేసే నోడల్ సెంటర్‌గా ఏర్పాటు చేసింది.

- దీంతో వియత్నాం, శ్రీలంక, మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలలో వరదలకు సంబంధించి ముందస్తు హెచ్చరికలను జారీచేసేందుకు ఒక నమూనాను భారతదేశం అభివృద్ధి చేయనుంది.

**ఆవశ్యకత:**

- భారతదేశం వలెనే కొన్ని ఆగ్నేయాసియా దేశాలు రుతుపవనాలపై ఆధారపడి ఉన్నాయి. మరియు రుతుపవనాల మార్పులకు ప్రభావిత మవుతుంటాయి.
- ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న వరదలలో ఫ్లాష్-ఫ్లడ్ (హఠాత్తుగా సంభవించే వరదలు) వాటా 85 శాతం దీనివలన ఏటా 5000 మరణాలు సంభవిస్తున్నాయని (డబ్ల్యుఎంఒ) తెలిపింది.

**డబ్ల్యుఎమ్ఒ:**

- ఇది ఐక్యరాజ్యసమితి యొక్క ప్రత్యేక ఏజెన్సీ.
- మెటియోరాలజీ (వాతావరణం), క్లైమెటాలజీ (శీతోష్ణస్థితి) ఆపరేషనల్ హైడ్రాలజీ (జల సంబంధిత అంశాలు) ఇతర భూభౌతిక విజ్ఞానాలకు సంబంధించిన అంశాలపై పనిచేస్తుంది.

# ఆర్థికాంశాలు

## బంగారం ఆభరణాల ఎగుమతులకు దేశీయ మండలి

బంగారు ఆభరణాలకు దేశీయ ప్రోత్సాహాన్నిచ్చేందుకు డొమెస్టిక్ కౌన్సిల్ ఫర్ గోల్డ్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది.

**కౌన్సిల్ నిర్మాణం:**

❖ ఈ కౌన్సిల్ ఎలక్టోరల్ గణంలో ఉండే భారతదేశంలోని మొత్తం ఆభరణాల వ్యాపారులకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

❖ వీరు వివిధ సంఘాలుగా ఏర్పడి కౌన్సిల్ ఎవరు ఉండాలనే దానిని ఎన్నుకుంటారు.

**కౌన్సిల్ విధులు:**

❖ పరిశ్రమ అభివృద్ధి

❖ ఉపాధి కల్పన

❖ ప్రాంతీయ వ్యాపార సమూహాల అభివృద్ధి

❖ గొలుసు కట్టుగా వ్యాపారాలను బలోపేతం చేయడం.

# పథకాలు

## నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ ప్రారంభం

వైరల్ హెపటైటిస్‌పై పోరాడటం మరియు దీనివలన సంభవించే మరణాలను వ్యాధిగ్రస్తతను తగ్గించడం లక్ష్యంగా 2018 జులై 18న వరల్డ్ హెపటైటిస్ డే సందర్భంగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.

❖ 2018 వరల్డ్ హెపటైటిస్ డే థీమ్ – టెస్ట్ ట్రీట్ హెపటైటిస్.

**కార్యక్రమం వివరాలు:**

❖ కాలేయ క్యాన్సర్, కాలేయ సిర్రోసెస్, కాలేయం వైఫల్యం వంటి రోగాలకు ప్రధాన కారణమవుతున్న హెపటైటిస్‌ను "నివారించడం – చికిత్స అందించడం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది.

❖ 2030 నాటికి ఈ వ్యాధిని నిర్మూలించేందుకు మూడు సంవత్సరాలలో కనీసం 3 లక్షల హెపటైటిస్ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించడం దీని లక్ష్యం.

❖ ఇందుకోసం హెపటైటిస్ బి,సిల ప్రాథమిక చికిత్స కోసం అధునాతన సదుపాయాలను ఏర్పాటు చేస్తారు.

❖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి, జిల్లా ఉపకేంద్రాలకు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను బలోపేతం చేస్తారు.

**హెపటైటిస్:**

❖ కాలేయంలో వచ్చే వాపులను హెపటైటిస్‌గా పేర్కొంటారు.

❖ సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ ద్వారా వస్తుంది. ఇదేకాక స్వీయ తప్పిదాల వలన కూడా సంభవిస్తుంది.

❖ ప్రధానంగా 5 రకాల హెపటైటిస్ వైరస్‌లు ఉన్నాయి. వీటిని ఎ, బి, సి, డి, ఇ గా వర్గీకరించారు.

❖ వీటిలో హెపటైటిస్ బి, సి రకాలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి.

❖ ఆహారం, నీరు కలుషితం అవటం ద్వారా హెపటైటిస్ ఏ, ఈ సంభవిస్తాయి.

## ముఖ్యమంత్రి కిసాన్ ఆయే బధోత్రి సోలార్ యోజన

ఢిల్లీ ప్రభుత్వం జులై 24న ముఖ్యమంత్రి కిసాన్ ఆయే బధోత్రి సోలార్ యోజనకు ఆమోదం తెలిపింది.

❖ ఈ పథకం కింద దేశ రాజధానిలో రైతులు తమ వ్యవసాయ భూమిని సోలార్ ప్యానెళ్ళ ఏర్పాటుకు లీజుకు ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం పొందుతారు.

**పథకం ముఖ్యాంశాలు:**

❖ ఈ పథకం ఏ రైతైనా తన వ్యవసాయ భూమిలో మూడో వంతుకు మించకుండా ప్రైవేట్ సంస్థలకు సోలార్ ప్యానెళ్ళను ఏర్పాటు చేసేందుకు ఒక్క ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున అద్దెకివ్వవచ్చు

❖ ఈ ప్యానెళ్ళను భూమిపై 3.5 మీటర్ల ఎత్తులో ఏర్పాటు చేస్తారు కాబట్టి ఈ భూమిని వ్యవసాయానికి ఉపయోగించవచ్చు.

❖ ఈ పథకంలో పాల్గొనే కంపెనీల నుండి ఢిల్లీ ప్రభుత్వం సౌర విద్యుత్తును కొనుగోలు చేస్తుంది.

# జాతీయం

## గదర్ పార్టీ 105వ వార్షికోత్సవం

భారతదేశ స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరుబాటను ఎంచుకున్న గదర్ పార్టీ 105వ వ్యవస్థాపక దినోత్సవం అమెరికాలో జరిగింది.

❖ 1913వ సంవత్సరంలో ఓరెగాన్ రాష్ట్రంలోని ఎస్టోరియా పట్టణంలో గదర్ పార్టీ ఏర్పడింది. అప్పట్లో పట్టణంలోని కలప డిపోలో కార్మికులుగా పనిచేసే 74 మంది భారతీయులు, ముఖ్యంగా సిక్కులు సమావేశమై పార్టీ ఏర్పాటును ప్రకటించారు.

❖ ఆ భవనానికి సమీపంలోనే ఉన్న పార్కులో 2018 జులై 15న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గదర్ మెమోరియల్ ఫౌండేషన్ నిర్వహించింది.

❖ ఈ కార్యక్రమంలో ఓరెగాన్, వాషింగ్టన్, కాలిఫోర్నియా రాష్ట్రాలతోపాటు కెనడాలోని బ్రిటిష్ కొలంబియా నుంచి కూడా వందలాది మంది భారతీయ అమెరికన్లు పాల్గొన్నారు.

❖ భారతీయ అమెరికన్ వ్యాపారవేత్తల బహదూర్ సింగ్ గదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు.

## ఎన్డీఏ ప్రభుత్వంపై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై 2018 జులై 20న లోక్‌సభలో విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. 12 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 126 ఓట్లు, వ్యతిరేకంగా 325 ఓట్లు వచ్చాయి. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు.

❖ శివసేన, బీజేడీ, టీఆర్ఎస్ పార్టీలు ఓటింగ్‌కు దూరంగా ఉండగా, అన్నాడీఎంకే ప్రభుత్వానికి అనుకూలంగా ఓటింగ్‌లో పాల్గొం ది.

- నరేంద్రమోడి ప్రభుత్వంపై పెట్టిన అవిశ్వాస తీర్మానం లోక్‌సభ చరిత్రలోనే 27వదని లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది.
- 15 ఏళ్ల తర్వాత పెట్టిన తొలి అవిశ్వాస తీర్మానం కూడా ఇదే. ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ ఉన్న సమయంలో ఆమె అత్యధిక సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నారు.
- లాల్‌బహదూర్‌శాస్త్రి 3 సార్లు, పీవీ నరసింహారావు 3 సార్లు, మొరార్జిదేశాయ్ 2 సార్లు, రాజీవ్‌గాంధీ, అటల్ బిహార్ వాజ్‌పేయీ చెరొక సారి అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నారు.
- తొలిసారిగా 1963 ఆగస్టులో జవహర్‌లాల్ నెహ్రూకు వ్యతిరేకంగా తొలిసారిగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.
- 2003లో చివరి సారిగా అటల్ బిహార్ వాజ్‌పేయి ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత సోనియాగాంధీ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు. మళ్లీ 15ఏళ్ల తర్వాత ఇప్పుడు మోడి ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొంది.
- లోక్‌సభ సెక్రటేరియట్ విడుదల చేసిన వివరాల ప్రకారం మూడు, నాలుగో లోక్‌సభలో 6 సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.
- 3వ లోక్‌సభ కాలం 1962 నుంచి 1967 మధ్యలో ఉంది. ఆ సమయంలో జవహర్‌లాల్‌నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ ప్రధానమంత్రులుగా ఉన్నారు.
- 4వ లోక్‌సభ 1967 నుంచి 1970 మధ్య కాలంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నారు.
- ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎదుర్కొన్న 15 అవిశ్వాస తీర్మానాల్లో నాలుగింటిని సీపీఐ(ఎం) నేత జ్యోతిర్మయిబసు ప్రవేశపెట్టారు.

# సామాజికాంశాలు

## ఆలయ ప్రవేశం మహిళల రాజ్యాంగ హక్కు : సుప్రీంకోర్టు

కేరళలోని శబరిమల ఆలయంలోకి ప్రవేశించి, పూజలు చేసుకోవడం మహిళల రాజ్యాంగ హక్కు అని, ఈ విషయంలో లింగ వివక్షలకు తావులేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

- 10–50 మధ్య వయసు బాలికలు, మహిళలకు ఆలయ ప్రవేశాన్ని నిషేధిస్తూ దేవస్థానం తీసుకున్న నిర్ణయంపై భారత యువ న్యాయవాదుల సంఘం తదితర పార్టీలు దాఖలుచేసిన వ్యాజ్యం 2018 జులై 18న విచారణకు వచ్చింది.
- దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర, జస్టిస్ ఆర్.ఎఫ్.నారిమన్, జస్టిస్ ఎ.ఎం.ఖన్విల్కర్, జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ ఇందూ మల్హోత్రాలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది.
- "పురుషుడు ఆలయంలోకి వెళ్లగలిగినప్పుడు... మహిళ కూడా వెళ్లగలుగుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26 ప్రకారం పురుషులకు వర్తించేవన్నీ మహిళలకు కూడా వర్తిస్తాయి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.
- మహిళలకు ఆలయ ప్రవేశం కల్పించేందుకు మద్దతు పలుకుతూ కేరళ ప్రభుత్వం 2015లో సుప్రీంకు తొలి అఫిడవిట్‌ను దాఖలు చేసింది.
- దానికి విరుద్ధమైన అభిప్రాయం వ్యక్తంచేస్తూ 2017లో ఇంకో అఫిడవిట్‌ను సమర్పించింది. ఇదేంటని ధర్మాసనం ప్రశ్నించగా, తొలి అఫిడవిట్‌కే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ రాష్ట్రం తరపు న్యాయవాది సమాధానమిచ్చారు.